ప్రకాశం జిల్లా తేది:22.10.2022

ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామములోని శ్రీ గంగా పార్వతీసమేత ఏలేశ్వరస్వామి వారి ఆలయములో గల నంధీశ్వర విగ్రహాన్ని గుప్తనిధుల కోసం ధ్వంసం చేసిన నిందితున్ని పట్టుకున్న నాగులుప్పలపాడు పోలీసులు.

విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను వివరించిన జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్, ఐపీఎస్ గారు

పురాతన ఆలయాలలో పూర్వీకులు విగ్రహాల ప్రతిష్ఠ సమయములో వజ్రవైడూర్యాలు విగ్రహాలలో లేదా విగ్రహల క్రింద ఉంచి ప్రతిష్ఠ చేస్తారని నమ్మి ఆ గుప్తనిధులు ద్వారా ధనవంతులు కావాలని ఎంతో పవిత్రంగా చూసుకునే నంధీశ్వర విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితున్ని అదుపులోనికి తీసుకోవడం జరిగింది.

నేరస్తుల వివరాలు:1.వల్లెల వెంకటరెడ్డి S/O రామిరెడ్డి,36 సంవత్సరాలు వయస్సు, రెడ్డి కులం,దేవరాజు గట్టు గ్రామం, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా. 2.భువనగిరి శ్రీనివాసులు S/O కాశయ్య, 33 సంవత్సరాలు వయస్సు, కుమ్మరి కులం, రాయవరం గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.3.సయ్యద్ హుస్సేన్ S/O హబీబ్,40 సంవత్సరాలు వయస్సు,ముస్లిం కులం,రేటూరు గ్రామం,కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.4.కొంగలేటి బాల సంజీవయ్య S/O యోబు,40 సంవత్సరాలు వయస్సు, మాదిగ కులం, పెద్ద యాచవరం గ్రామం, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.5.ముష్టిపల్లి నిరంజన్ S/O చిన్నయ్య,32 సంవత్సరాల వయస్సు,బోయ కులం, సూరపూర్, లింగాల మండలం, నగూర్ కర్నూల్ జిల్లా, (6. బాలు దోర్నాల మండల్ (పరారీలో ఉన్నాడు)).

నేరం జరిగిన విధానం:మొదటి నేరస్థుడు 2012 కు ముందు పురావస్తుశాఖలో పనిచేసిన చెన్నారెడ్డి గారు వేరొకరితో పురాతన ఆలయాలలో గుప్తనిధులు ఉంటాయని చెప్పటం విని, చెడువ్యసనాలకి బానిసై, విలాసాల కోసం డబ్బుకావాలని పురాతన ఆలయాలలో ఉండే గుప్తనిధులు ద్వారా విలాసవంతమైన జీవిత గడపాలని. పూర్వం త్రిపురాంతకం లోని పురాతన శివాలయములో త్రవ్వకాలు జరిపినారు పోలీసువారు Cr. No. 64/2012 U/s 379 R/w 411 IPC గా కేసు నమోదుచేసి అరెస్టు చేసినారు అప్పటినుండి హైదరాబాదులో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు.అయినప్పటికి గుప్తనిధుల పై నమ్మకం చావక గత రెండు మూడు నెలలుగా హైదరాబాదులో తనకి పరిచయమున్న A3, A5 లతో మరియు చిన్ననాటి స్నేహితులైన A2 మరియు A4 లతో కలసి వారికి సదరు గుప్తనిధుల గురించి చెప్పి ఒప్పించినాడు. పురాతన ఆలయమైన కనపర్తి గ్రామములోని శ్రీ గంగా పార్వతీసమేత ఏలేశ్వరస్వామి గుడిని గత రెండు నెలలక్రితం సందర్శించినారు మరియు నంధీశ్వరుని విగ్రహములో స్వర్ణనంది వున్నదని భావించి. మార్కాపురం రైల్వే స్టేషన్లో పట్టాలు మరమత్తులు చేసేటప్పుడు వాడే వెల్డింగ్ పోర్షన్ పౌడర్ను దొంగలించి దానిద్వారా రాళ్ళుకూడ పగులతాయని ముందుగా వేరొక రాయి పైన ప్రయోగంచేసి. తేదీ 15.10.2022 నా A1 మరియు A2 లు మోటార్ సైకిల్ పై కనపర్తి వచ్చి మరోమారు చూసుకొని, తేదీ 16.10.2022 రాత్రి సుమారు 08.00 గంటలకి A5 కారులో మార్కాపురము నుండి బయలుదేరి కనపర్తి గ్రామమములోని శ్రీ గంగా పార్వతీసమేత ఏలేశ్వరస్వామి ఆలయము చేరుకొని A2, A3 మరియు A4 లను ఆలయము వద్ద దింపి, A1 మరియు A5 లు కారులో ఆలయముకి కొంచెం దూరంలో కారుపెట్టుకొని ఎవరైనా వస్తారేమోనని చూస్తున్నారు. A2, A3 మరియు A4 ఆలయము లోనికి వెళ్ళి వారితోపాటుగా తీసుకొనివచ్చిన సిమెంట్ పొయ్యిని నదీశ్వరుని విగ్రహం పైన పెట్టి అందులో సుమారు 3 కిలోల రైల్వే పట్టాలు మరమత్తులు వాడే వెల్డింగ్ పోర్షన్ పౌడర్ను వేసి కాకరపూవ్వొత్తితో మంటపెట్టగా ఎక్కువ మంట వచ్చి పెద్ద శబ్ధంతో విగ్రహం పగిలి క్రింధపడింది, అందులో ఏమీలేదని గమనించి, భయంతో A1 మరియు A5 ఫోన్ చేసి చెప్పగా, ఆలయములో CC cameras కి సంబంధించిన వస్తువులు తీసుకొని రమ్మని చెప్పాడు, కెమెరాలకు సంబందించిన DVR

మరియు UPS లు తీసికొని వారితో తెచ్చిన పాయ్యి, వెల్డింగ్ పోర్షన్ పౌడర్ను మరికొన్ని వస్తువులు ఆలయములో వదిలేసి కారులో అక్కడనుండి తిరిగి మార్కాపురం చేరుకున్నారు.

నేరస్తులనుండి స్వాధీనపరచుకున్నవి:6 కేజీల తెర్మిట్ పౌడర్,2. టాటా జెస్ట్ TS 09 UB3610 3. DVR, 4. UPS,5. సుత్తి మరియు ఉలి

17 వ తేదీ ఉదయం విరిగిన విగ్రహాన్ని గుర్తించిన ఆలయ పూజారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 157/2022 అంత సెక్షన్ 457, 380 ఐపిసి,sec 20 indian treasure trove act. కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నేరస్తులు పట్టుబడిన విధానం:కేసు స్వీకరించిన అనంతరం స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ద్వారా నిందితులు వాడిన కారు కదలికలను గుర్తించి, ఆమార్గములో ఉన్న టోల్ గేట్ వద్ద కారు రిజిస్ట్రేషన్ నెంబర్ సేకరించి. దాని ఆధారంగా ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టి. ఈ రోజు ఉదయం సుమారు 02.00 గంటలకి ముద్దాయిలను అదుపులోకి తీసుకొని విచారించగ కనపర్తి గ్రామములోని శ్రీ గంగా పార్వతీసమేత ఏలేశ్వరస్వామి వారి ఆలయము లో గల నదీశ్వర విగ్రహాన్ని ధ్వంసం చేసినది తామేనని అగీకరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విగ్రహధ్వంసం సంఘటన ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అదనపు ఎస్పీ (క్రైమ్) గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఒంగోలు DSP గారి ఆధ్వర్యంలో ఒంగోలే రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు గారి నియంత్రణలో ఎస్ఐ స్థాయి అధికారులతో కూడిన మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు ఎస్పీ గారు పర్యవేక్షిస్తూ అధికారులకు పలు సూచనలు చేస్తూ వచ్చారు. ఈ కేసులో ఎలాంటి మతసామరస్య సమస్యలు లెకెత్తే ఆలోచన లేదని, ముద్ధయిలు గుప్తనిదుల కొరకు చెడు వ్యసనాలకు బానిసై విలాసవంతమైన జీవితం గడపాలని ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడని, ఇందులో ఉద్దేశపూర్వకమైన చర్యలు ఏమీ లేవని తెలిపారు.

ఈ కేసులో ప్రతిభ కనపరిచిన అదికారులు మరియు సిబ్బంధి.

అదనపు ఎస్పీ (క్రైమ్) శ్రీదర్ రావు, ఒంగోలు DSP యు.నాగరాజు,ఒంగోలు రూరల్ ఇన్స్పెక్టర్ ఆర్ రాంబాబు, సర్కిల్ ఎస్సైలు రమణయ్య, ఆంజనేయులు, శ్రీకాంత్, ఏఎస్ఐ షరీఫ్, హెడ్ కానిస్టేబుల్ కిషోరు, విజయభాస్కర్, కానిస్టేబుల్ లు సురేషు, రాఘవులు, సాగర్, బాష, తిరుపతిరెడ్డి, కొండలు, వెస్లీ, సాంబయ్య, రాఘవ జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలను అందచేసినారు.


MALIKA GARG


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE






PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE


PRAKASAM
POLICE
PRAKASAM
POLICE
PRAKASAM
POLICE


PRAKASAM
POLICE
PRAKASAM
POLICE


PRAKASAM
POLICE
PRAKASAM
POLICE